www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 6 ఏప్రిల్ 2025
5
చిత్తూరు

సైబర్ మాటున..

పూసిన కత్తులు..

- మాయ మాటలతో ఖాతాలకు చిల్లు
- అప్రమత్తంగా ఉండాలంటున్న నిపుణులు

సైబర్ మాటున నేరగాళ్లు రెచ్చిపోతున్నారు.. అనేక విధాలుగా అమాయకులను మభ్యపెట్టి తమ ఖాతాల్లోని నగదును సాఫీగా గుంజేసుకుంటున్నారు. యామారుపాటున సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడితే లబోదిబో మనాల్సిందే కానీ ప్రయోజనం ఉండదు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే తప్ప వీరి భారి నుంచి తప్పించుకోలేం. గ్రామీణ ప్రాంతాల్లోని కొందరైతే సైబర్ నేరగాళ్లకు భయపడి కొత్త నెంబర్లు వస్తే ఫోన్ తీయడమే మానేశారు.

ప్రజాశక్తి- పూతలపట్టు

ఇటీవల మండల పరిధిలో ఒకరికి కొత్త నెంబర్ నుంచి ఫోన్ వచ్చింది. **ఎవరు..? మామయ్య నేనే.. అల్లుడు.. ఏమిటి విషయం..? అర్జెంటుగా కొంత నగదు కావాలి మామ స్నేహితుడి నెంబర్ ఇస్తున్నా..** అని చెప్పాడు... దీంతో మామయ్య వద్ద నగదు లేకపోవడంతో కొద్ది సమయం ఇవ్వు సర్దుతానని చెప్పాడు. మరి కొద్దిసేపటికి మళ్లీ ఫోన్ చేసి మరికొంత ఎక్కువ నగదు పంపాలని చెప్పేసరికి అనుమానం వచ్చిన మామయ్య తన కూతురికి ఫోన్ చేసి అల్లుడికి డబ్బుల అవసరం ఎందుకని అడిగాడు.. దీంతో కూతురు పక్కనే ఉన్న తన భర్తకు ఫోన్ ఇచ్చింది.. ఎందుకు అల్లుడు ఉన్నట్టుండి డబ్బులు అవసరం వచ్చిందని ప్రశ్నించాడు.. దీంతో అల్లుడు డబ్బులు ఏమిటని ప్రశ్నించగా.. ఇప్పుడే కదా కొత్త నెంబర్ నుంచి ఫోన్ చేశావు అని ప్రశ్నించాడు.. తాను చేయలేదని అనడంతో ఆయన విషయాన్ని గ్రహించి ఊపిరి పీల్చుకున్నాడు.

గత నెల రోజుల క్రితం ఒక మహిళ ఏటీఎంలోకి వచ్చింది. ఏటీఎంలో నుంచి డబ్బులు తీయడం తెలియకపోవడంతో పక్కనే ఉన్న ఒక వ్యక్తి సాయం కోరింది. కనీసం పిన్ నెంబర్ కొట్టడం కూడా తెలియని మహిళ పక్కనున్న వ్యక్తికి కాగితంలో రాసుకున్న పిన్ నెంబర్ను ఇచ్చింది. ఆ వ్యకి ఆమె అడిగిన డబ్బులు తీసి.. అదేవిధంగా ఉన్న డూప్లికేట్ ఏటీఎం కార్డును చేతిలో పెట్టాడు. మహిళ వెళ్లిపోవడంతో ఆమె ఏటీఎం కార్డుతో మూడు దశలుగా సుమారు రూ.60వేల నగదును ఖాళీ చేశాడు. మచ్చుకు ఒకటి రెండు మాత్రమే ఉదాహరణలు. ఇలాంటి సైబర్ నేరాలతో ప్రజలు నిత్యం ఎక్కడో ఒక చోట బలవుతూనే ఉన్నారు. మోసం చేస్తారని తెలుసుకునేలోగా మరో కొత్త తరహా మోసం వెలుగులోకి వస్తుంది. బాగా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న వారిని సైతం భయపెట్టి ముగ్గులోకి దింపుతున్నారు. నిత్యం వందలాది ఫోన్లు ఇలాంటి వస్తున్నాయి. మరికొందరు ఎదురు ప్రశ్నించడంతో సైబర్ నేరగాళ్లు తోక ముడుస్తున్నారు.

ఇలా చేయండి..

సైబర్ నేరగాళ్లు రోజుకో తరహాలో చేసే మోసాల గురించి కుటుంబ సభ్యులతో చర్చించండి. ఎవరైనా అపరిచిత వ్యక్తి పోలీస్ అని ఫోన్ చేసి అరెస్టు చేస్తామంటే కంగారు పడకండి, తల్లిదండ్రులను అరెస్టు చేశామని ఎవరైనా ఫోన్ చేసిన భయపడవద్దని పిల్లలకు తెలియజేయండి. ఎక్కడో ముంబాయి ఢిల్లీ బెంగళూరు నుంచి అరెస్టు చేయడానికి వస్తున్నామంటే అసలు భయపడవద్దు నిజమైన పోలీసులైతే అరెస్టు చేస్తామని ఫోన్ చేసి చెప్పరు వారు తగిన ఆధారాలతో మీ ఏరియా పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి వచ్చి మీకు కేసు వివరాలు చెప్పి అరెస్టు చేస్తారు. ఫోన్లో భయపెట్టేవారు సైబర్ నెరగాలని గుర్తించుకోండి. ఎప్పుడైనా మీకు పోలీస్ అని భయపెడుతూ కాల్ వస్తే వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ చేయండి సమీపంలోని పోలీస్ స్టేషన్కు వెళ్లి దీనిపై సమాచారం ఇవ్వండి వారు మీకు భరోసా కల్పిస్తారు.

బాధితులకు అండగా చాట్‌బాట్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

నేటి పరిస్థితుల్లో సెల్‌ఫోన్ మనిషి జీవితంలో భాగంగా మారిపోయింది. సెల్‌ఫోన్ లేకుండా క్షణం కూడా గడిపే పరిస్థితి లేదు.. బహిరంగ మార్కెట్‌లో ఓ మోస్తారు మొబైల్ ఫోన్ కొనుగోలు చేయాలన్నా రూ.9 నుంచి 10వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఖరీదైన మొబైల్ స్మార్ట్ ఫోన్ల కోసం వివిధ బ్యాంకు ఈఎంఐ రూపంలో రుణాలు సైతం అందజేస్తున్నాయి. అలాంటి ఖరీదైన మొబైల్ ఫోన్లు చోరీకి గురికావడం, పొరబాటున పోగొట్టుకున్న సంఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్‌ఫోన్లు చోరీకి గురౌతున్నాయంటూ పోలీసులకు ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయి.

మొబైల్‌ఫోన్లు బాధితులకు న్యాయం చేసేలా చోరీకి గురైన, పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్లు రికవరీ కోసం చిత్తూరు పోలీస్ శాఖ చాట్‌బాట్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మొబైల్ చోరీకి గురైనా, పోగొట్టుకున్నా వెంటనే ఈ యాప్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేస్తే రికవరీ చేసి బాధితులకు అందిస్తున్నారు. ఇలా చిత్తూరు జిల్లాలో 11 దశలో రూ.91లక్షల విలువ చేసే 456 మొబైల్‌ఫోన్లను పోలీసులు రికవరీ చేసి బాధితులకు అందించారు. మొదటి దశలో 500, రెండవ దశలో 200, మూడోవ దశలో 300, నాలుగో దశలో 200, ఇలా 11 దశల్లో మొత్తం 3,541 మొబైల్‌ఫోన్లు రికవరీ చేశారు.

ఇతర రాష్ట్రాల్లో రికవరీ..

జిల్లాలో చోరీకి గురైన మొబైల్‌ఫోన్లను చిత్తూరు పోలీసులు కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్రల నుండీ రికవరీ చేసి బాధితులకు అందిస్తున్నారు. ఇతర రాష్ట్రాల ప్రజలు జిల్లాలో మొబైల్‌ఫోన్లు పోగొట్టుకొని చిత్తూరు పోలీసులకు సమాచారం అందించినా వారికి ప్రత్యేకంగా కొరియర్ ద్వారా అందిస్తోంది. మొబైల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు ఇంట్లో నుంచే చాట్‌బాట్ యాప్‌ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు.

ఫిర్యాదు చేసే విధానం ఇలా..

మొబైల్‌ఫోన్ పోయిందా.. ముందుగా 9440900004 నెంబర్‌కు వాట్సాప్‌కు హాయ్.. లేదా హెల్ప్.. అని మెసేజ్ పాంపాలి. తర్వాత వెనువెంటనే వెల్‌కమ్ టు చిత్తూరు పోలీస్ పేరున ఒక లింకు హాయ్.. లేదా హలో.. అని వస్తుంది. ఆ లింకుల గూగుల్ ఫార్మట్‌లో ఓపెన్ అవుతుంది. యాప్‌లో అడిగిన సమాచారాన్ని పూరించి జిల్లా, పేరు, వయస్సు, తండ్రి, చిరునామా, కాంట్రాక్ట్ నంబర్, మిస్సైన మొబైల్ మోడల్, ఈఎంఐ నెంబర్, మిస్ అయిన ప్లేస్ వివరాలను సబ్మింట్ చేసిన వెంటనే కంప్లైంట్ లాడ్జి అవుతుంది. దీనితో పాటు కేంద్ర ప్రభుత్వ సర్వీసు ఐడి క్రైమ్‌పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.

చోరీకి గురైన సెల్‌ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందిస్తున్న ఎస్పీ మణికంఠ చందోలు (ఫైల్‌ఫోటో)

వినాయకుని సేవలో చంద్రబోస్

త్వరలో స్వామివారి విశిష్టతపై పాట

చంద్రబోస్‌కు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి- ఐరాల: కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామివారిని ప్రముఖ సినీ గేయ రచయిత కనుకుంట్ల చంద్రబోస్ దర్శించుకున్నారు. శనివారం మధ్యాహ్నం కాణిపాకం వరసిద్ది వినాయక స్వామివారి దర్శనార్థం కాణిపాకం ఆలయం వద్దకు చేరుకున్న చంద్రబోస్‌ని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, కాణిపాకం ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనంతరం ఆలయ వేదఆశీర్వాద మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం, స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. చంద్రబోస్ మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా స్వామివారి దర్శనం భాగ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఈవో కోరిక మేరకు కాణిపాకం ఆలయ విశిష్టతపై త్వరలో ఓ పాటను రచించి, కాణిపాకం ఆలయంలోనే ఆ పాటను విడుదల చేస్తామని చంద్రబోస్ వెల్లడించారు. మండల అధ్యక్షులు గిరిధర్ బాబు, మాజీ ఆలయ ఛైర్మన్ మణినాయుడు, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, విజయం విద్యా సంస్థల అధినేత తేజామూర్తి, గంగారపు హరిబాబు నాయుడు పాల్గొన్నారు.

రేపు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల ఏడోతేదీ సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉదయం 9 గంటల కల్లా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే నియోజకవర్గ, మండల స్థాయిలో జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదికలో నియోజకవర్గ, మండలస్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.

కారును అడ్డగించి

3.75 కేజీల బంగారం దోపిడీ

ప్రజాశక్తి- వి కోట: ఆంధ్ర-తమిళనాడు సరిహద్దులోని నాయకనేరి అటవీ ప్రాంతంలో కారును అడ్డగించి 3.75 కిలోల బంగారం దోపిడీకి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. తమిళనాడు రాష్ట్రం వేలూరు నుండి కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్‌కు కారులో తరలిస్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. వీకోట మండల పరిధిలోని నాయకనేరి అటవీ ప్రాంతంలో గురువారం రాత్రి దారి కాచి కారులో ప్రయాణిస్తున్న వ్యాపారిని ఐదు మంది ముఠా సభ్యులు కత్తులతో బెదిరించి సుమారు మూడు కోట్ల రూపాయల విలువైన 3.75 కేజీల బంగారాన్ని దోచుకుని పరారయ్యారు. వేలూరు నుండి కేజీఎఫ్‌లో బంగారం వ్యాపారం నిర్వహించే దీపక్ చైతన్య రెడ్డి, కారు డ్రైవర్‌తో కలిసి ఈ బంగారాన్ని తరలిస్తున్నట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదుతో విషయం తెలుసుకున్న చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు ముఠా సభ్యులను పట్టుకునేందుకు నాలుగు బృందాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా దర్యాప్తుకు ఆదేశించారు. పోలీసుల అదుపులో ప్రధాన నిందితులు ఉన్నట్లు సమాచారం. సుమారు మూడు కోట్ల రూపాయలు విలువైన బంగారం కడ్డీల రికవరీని ప్రతిష్టగా తీసుకొని పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపడుతున్నారు. ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వివరాలు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన డీఎస్పీ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: ఎస్ఆర్ పురం పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఆనందబాబు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. శనివారం నగిరి డీఎస్పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ జీడీ నెల్లూరు మండలం కడపగుంట గ్రామంలోని కానిస్టేబుల్ ఆనందబాబు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్వేటినగరం సీఐ హనుమంతప్ప, ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

పల్లెల్లో దాహం.. దాహం..

తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. చెరువులు, కుంటలు ఎండిపోతుండడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భజలాలు అడుగంటి బోర్లు, బావులు ఒట్టిపోతున్నాయి. దీంతో పల్లెల్లోనూ ప్రజలు దాహం.. దాహం.. అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం మొదట్లోనే పలు గ్రామాల్లో భూగర్భజలాలు అడుగంటి దాహం కేకలు వినిపిస్తున్నాయి. తాగునీటి సమస్యతో స్థానికుల సతమతమవుతున్నారు. చుక్కనీటి కోసం రాత్రిళ్లు జాగరణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రజాశక్తి- విజయపురం:

మండలంలోని కోసలనగరంలో తాగునీటి సమస్యతో గ్రామస్తులు సతమతమవుతున్నారు. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో తాగునీరు లేక ప్రజల గొంతెండుతోంది. వీధి కుళాయిల్లో సైతం నీరు సరిగా రావడం లేదు.. రెండు, మూడు రోజులకు ఒకసారి అరకొరగా వస్తాయి, ఆ నీటి కోసం పరుగులు తీయాల్సి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం వాటర్ ట్యాంకుల ద్వారా అయినా అధికారులు తాగునీరు అందిస్తారేమో అని గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు. వీధి కొళాయిల్లో నీరు రాకుంటే బిందె చక్కనపెట్టి పొల్లాల్లోని బోర్ల వద్దకు వెళ్లి తాగునీరు తెచ్చుకోవల్సి వస్తోందని కొందరు కంటతడి పెడుతున్నారు.

ఈ గ్రామంలో చెంగల్రాజు అను వృద్ధుడు తాగునీటి కోసం

మామిడి తోటకు పెట్టిన నీటిని తెచ్చుకుంటున్న వృద్ధుడు

సమీపంలోని మామిడి తోపులోని వ్యవసాయ బోరు వద్దకు వెళ్లి అక్కడి నుంచి తలపై బిందెతో తాగునీటి తెచ్చుకోవడం చూస్తే తాగునీటి సమస్య తీవ్రత తెలుసుస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధుల ముందు చూపు లేకపోవడం వల్లే తాగునీటి ఎద్దడి ఏర్పడిందని ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది నీటి కటకట ఏర్పడింది. మార్చి ప్రారంభం నుండే తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏప్రిల్ ప్రారంభమైనప్పటి నుంచి సమస్య మరింత తీవ్రమైంది. రెండు, మూడు రోజులకు ఒకసారి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపడితే వాటికోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి.

గతంలో కోసలనగరం పరిధిలోన ప్రజలు తాగునీటి కోసం నానా అవస్థలు పడేవారు, గ్రామానికి చుట్టుపక్కల ఉన్న పంటపొలాల్లో వ్యవసాయ బోర్లు వేసిన సమయంలో నీటిని తెచ్చుకుంటూ ఇబ్బందులు పడ్డారు. ప్రజల నుంచి ఒత్తిడి అధికం కావడంతో అధికారులు బోరును సిద్ధం చేశారు. అయితే నీటి సరఫరాలో మాత్రం ఎలాంటి మార్పు లేకపోవడంతో ప్రజలకు దాహార్తి తప్పడం లేదు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ముందుచూపు లేకపోవడం వల్ల బోరు పైపు లైన్ల ద్వారా నీరు సరఫరా చేయకపోవడం వల్లే తాగునీటి ఎద్దడి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అందుబాటులో ఉన్న బోర్లను మరమ్మతు చేయించి పైపులైన్ల ద్వారా వీధి కొళాయిలకు తాగునీటిని వదిలి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. పైపులైన్లు లేని వార్డుల్లో వాటరు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని కోరుతున్నారు.

తిరుచానూరులో..

తిరుమల చేరుకున్న సుప్రీంకోర్టు సిజే సంజీవ్ ఖన్నా

ప్రజాశక్తి -తిరుమల

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు చేరుకున్న సుప్రీం చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు టిటిడి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మొదట తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఆయన రాత్రి 8గంటలకు నేరుగా తిరుమలకు చేరుకున్నారు.ఆయనకు టిటిడి ఈఓ శ్యామల రావు స్వాగతం పలికి బస ఏర్పాట్లను చేశారు. అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి, ఇంచార్జ్ సి.వి.ఎస్.ఓ హర్షవర్ధన్ పాల్గొన్నారు.

ప్రతి భక్తునికీ సీతారాముల కల్యాణ తలంబ్రాలు : జేఈవో

ప్రజాశక్తి - తిరుపతి సిటి:

ఒంటిమిట్ట ఏకశిలానగరంలో ఏప్రిల్ 11న జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యపు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం తెలిపారు. ఒంటిమిట్టలోని టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శనివారం సమీక్ష, సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ టిటిడి ఈవో జె శ్యామల రావు ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో అధికారులు పటిష్ఠ ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 120 గ్యాలరీలలో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం 16 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటిసారి కళాకతులుతో సంక్షిప్త రామాయణాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, కల్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జాన్ ఎర్విన్, టిటిడి సిఇ టివి సత్యనారాయణ, ఎస్ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి కెఎల్ఎన్ శాస్త్రి, రవాణా శాఖ జీఎం శేషారెడ్డి పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం: కలెక్టర్


చిత్తూరులో నివాళి అర్పిస్తున్న కలెక్టర్, మేయర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు వంద శాతం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక డాక్టర్ బిఆర్ భవనంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సమావేశం హాల్‌లో చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్, ఆముదా, చూడా ఛైర్ పర్సన్ కటారి హేమలత, డిఆర్‌ఓ మోహన్ కుమార్, సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి జి.చిన్నయ్య, ఆర్డీఓ శ్రీనివాసులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ కులాలు, మతలు, ప్రాంతాల వర్గాల మధ్య విభేదాలకు తావులేకుండా మార్పు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అందరు సహకరించుకోవాలని అన్నారు. అనంతరం నిర్వహించిన ర్యాలీఅంబేద్కర్ భవనం వరకు కొనసాగింది. నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహులు, మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, డివియంసి సభ్యులు రాజా కుమార్, ధనశేఖర్, శంకర్ పాల్గొన్నారు. అలాగే నగరపాలక కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. మేయర్ ఎస్.అముద, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, అధికారులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

పూతలపట్టు: బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని దళిత నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు జీవరత్నం అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి దళితులు నివాళు లర్పించారు. సర్పంచ్ మాసలమని, షణ్ముగం, గోవర్ధన్ రావు, జైపాల్ నాగరాజు, ఉమాపతి పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురంలో..

గంగాధర నెల్లూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఏవో లోకేష్, కార్యాలయ సిబ్బంది ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

తవణంపల్లి: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు తహసీల్దార్ ఎన్.సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కులరహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు,


పూతలపట్టులో..

స్వతంత్ర సమరయోధుడు బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మార్వో సుధాకర్ తెలిపారు.

సోమల: మండల కేంద్రమైన సోమలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు.

బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి

ఎస్ఆర్ పురం: తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లోకనాథ్ పిళ్లై ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి రెవెన్యూ సిబ్బంది ఘనంగా నివాళి అర్పించారు.

వీకోట: బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ సర్కిల్‌లో ఎమ్మార్పీఎస్, బాస్, అఖిలపక్ష నేతలు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీడీవో ఈశ్వరన్న పాల్గొన్నారు.

యాదమరి: భారత దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని తహశీల్దార్ పార్ధసారధి, ఎంపీడీవో వేణు కొనియాడారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో


వీకోటలో..

శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురష్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అలాగే పిఆర్‌టియు సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె.కనకాచారి, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు జె.హిమబిందు, జిల్లా కౌన్సిలర్ హరికృష్ణ, మండల నాయకులు బాబు జగ్జీవన్ రామ్‌చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

చౌడేపల్లి: ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి.నరసింహులు, ఎంఎపి మండల ఇంచార్జ్ బాజిగం హరిబాబు, పగడాల గోవిందు, దళిత నాయకులు బ్యాంకు రెడ్డప్ప, కులవ్యక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా నాయకులు డాక్టర్ చంద్ర ఘనంగా నివాళి అర్పించారు.

పుంగనూరు: ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని విశ్రాంత డీఎస్పీ సుకుమార్, ఎమ్మార్పీఎస్ నాయకుడు నరసింహులు అన్నారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్లో బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నాయకులు సుమిత్ర రమణ, అద్దాల నాగరాజు, క్రిష్ణమూర్తి, ఓ.చంద్ర, జెవి.నాగరాజు పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు పురపాలక సంఘంలో బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బాబూ జగ్జీవన్ రామ్ ప్రజాప్రతినిధిగా కేంద్రమంత్రి గా షెడ్యూల్డ్ కులాల, అణగారిన వర్గాల హక్కుల కోసం అభ్యున్నతికి కృషి చేశారని మున్సిపల్ మేనేజర్ ఎస్ఎం. ఖాదర్ మొహిద్దీన్ అన్నారు. పురపాలక సంఘ సిబ్బంది, ఎన్.నాగరాజు, సుబ్రహ్మణ్యం గౌడ్, పాల్గొన్నారు.

పుంగనూరులో..

నిర్వాహకులకు సూచనలు, సలహాలు ఇస్తున్న పోలీసులు

నేటి నుండి కాశీ విశ్వేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - రామకుప్పం: మండల కేంద్రంలోని అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. 6వ తేదీ రైతు సంఘం ఆధ్వర్యంలో గణపతి పూజ, ధ్వజారోహణం, అంకురార్పణ, కలశస్థాపన రాత్రి నంది వాహనోత్సవం, 7వ తేదీ బాలాజీ స్వామి, బ్రాహ్మణ సంఘం భూత వాహనోత్సవం, 8వ తేదీ ఆర్యవైశ్య సంఘం సింహ వాహనోత్సవం, 9వ తేదీ విశ్వబ్రాహ్మణ సంఘం నెమలి వాహనోత్సవం, 10వ తేదీ వెంకటరమణనాయుడు కుటుంబం ఆధ్వర్యంలో హంస వాహనోత్సవం నిర్వహించనున్నారు. 11వ తేదీ జ్యోతి నగర వైశ్య సంఘం ఆధ్వర్యంలో గిరిజా కళ్యాణం, 12వ తేదీ నల్లజ చంగారెడ్డి కుటుంబీకుల రథోత్సవం, 13వ తేదీ కైకల నారాయణప్ప కుటుంబీకుల పార్వేట ఉత్సవం, 14వ తేదీ విశ్వనాథయ్య కుటుంబీకుల వసంతోత్సవం, 15వ తేదీ బిబి నాగరాజు , సోమశేఖర్ కుటుంబీకులచే శయనోత్సవం, 16వ తేదీ పుష్ప పల్లకి సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు.

పోలీసుల సూచనలు

బ్రహ్మోత్సవాల నిర్వహణపై ఎస్ఐ వెంకట మోహన్, పోలీసు సిబ్బంది నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు అందించారు.

కాన్విగేషన్ సర్టిఫికెట్లు అందుకున్న వండర్ కిడ్స్ స్కూలు విద్యార్థులు

ఘనంగా 'వండర్ కిడ్స్' వార్షికోత్సవం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: స్థానిక గంగనపల్లి రోడ్డు లోని వండర్ కిడ్స్ ప్రీస్కూల్ మొదటి వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ సారిక అకాడమిక్ ఇన్‌ఛార్జి జయమేరి పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి కరస్పాండెంట్ యశ్వంత్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండి శాస్త్రీయ దృక్పథంతో విద్యను అందించడం ద్వారా ఉజ్వలమైన భవిష్యత్తు అందించవచ్చ తెలిపారు. వండర్ కిడ్స్ ప్రీస్కూల్‌లో మూడు సంవత్సరాల నుండి ఏడు సంవత్సరాల వయసు కలిగిన విద్యార్థిని విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తూ ఉన్నత చదువుల్లో రాణించేలా విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్కేజీ, యూకేజీ పూర్తి చేసిన విద్యార్థినివిద్యార్థులకు కాన్విగేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

శ్రీరామనవమికి ఆలయాలు ముస్తాబు

ప్రజాశక్తి-సోమల: శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మండలంలోని అన్ని రామాలయాలు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో, చలవ పందిళ్లతో అందంగా ముస్తాబయ్యాయి. పట్రపల్లి, సోమల, ఇరికిపెంట, పెద్ద ఉప్పరపల్లి, కందూరు తదితర గ్రామాలలోని రామాలయాలలో నవమి వేడుకలు నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రంలోని శ్రీ సాయి ఆలయంలో నవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

బదిలీ చట్టంలో అసంబద్ధతలు తొలగించాలి

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: బదిలీల చట్టంలోని అసంబద్ధతను తొలగించాలని ఎస్‌టియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చిత్తూరు పట్టణ ఎస్‌టియు చిత్తూరు జిల్లా శాఖ కార్యాలయంలో ఆ సంఘం చిత్తూరు డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ప్రభుత్వం తీసుకువచ్చిన బదిలీల చట్టంలో అసంబద్ధతలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల నుండి సలహాలు, సూచనలు తీసుకున్న నేపథ్యంలో సర్వీస్ పాయింట్ల విషయంలో ఏ ఉపాధ్యాయుడు నష్టపోకుండా అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. స్పెషల్ కేటగిరి, ప్రిఫరెన్స్ ఎల్ క్యాటగిరిలకు సంబంధించి సంఘాలు, ఉపాధ్యాయుల నుండి వచ్చిన వినతుల ఆధారంగా అసంబద్ధాలను తొలగించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌టియు సీనియర్ నాయకులు పురుషోత్తం, దేవరాజు రెడ్డి, చిత్తూరు ఎస్ టి యు డివిజన్ కన్వీనర్ లు బిక్క మురళి, ఢిల్లీ ప్రకాష్, ఉపాధ్యక్షులు చంద్రన్, సంఘ నాయకులు సుబ్రహ్మణ్యం పిళ్లై, రంగనాథం, గణపతి, మధుబాబు, చంద్ర, ప్రభు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్న సర్పంచ్

డంపింగ్ యార్డ్‌కు ఫెన్సింగ్ ఏర్పాటు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: డంపింగ్‌యార్డు ఆక్రమణకు గురికాకుండా సర్పంచ్ సాయం తో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. వెదురుకుప్పం మండలం బొమ్మయ్యపల్లి పంచాయతీలో చిత్తూరు జిల్లా డిపిఒ ఆదేశాలతో బొమ్మయ పల్లి సర్పంచ్ గోవిందయ్య డంపింగ్ యార్డ్ చుట్టూ జెసిబి సాయంతో పరిసరాలను శనివారం శుభ్రంచేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. డంపింగ్ యార్డ్ ప్రధాన ద్వారం వద్ద గేటు ఏర్పాటు చేశారు. డంపింగ్ యార్డ్‌లో తడి చెత్త, పొడి చెత్తను సేకరించి అందులో సేంద్రియ ఎరువు లు తయారు చేస్తామని సర్పంచ్ గోవిందయ్య తెలిపారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి బాబు, పారిశు ధ్య కార్మికులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-నగరి : అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరమని డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ అన్నారు. అగ్ని ప్రమాదాలను నివారణపై శనివారం కార్యాలయ ఆవరణలో స్థానిక ప్రజలకు అవగాహన ఏర్పాటు చేశారు. మంటలు ఎలా ఆర్పాలి? ప్రత్యక్షంగా చేసి చూపి మంటలు ఆర్పే విధానంపై స్పష్టత కల్పించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన రెండు ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, రెండు బకెట్లను ఆయా స్టేషన్ల సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని పురస్కరించు కొని ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. వేసవి తీవ్రతతో అగ్ని ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇళ్లలో వంట పూర్తి చేసిన గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్లను ఆఫ్ చేయాలని తల్లిదండ్రులకు విద్యార్థులు గుర్తు చేస్తూ ఉండాలని సూచించారు. అగ్ని ప్రమాద నివారణకు చేపట్టే ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమం లో అగ్నిమాపక అధికారి సుబ్బరాజు రెడ్డి, ఎస్ఐలు, పోలీసు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు

నిరంతర ప్రయత్నంతోనే విజయం

విజయం డిగ్రీ కళాశాల వార్షికోత్సవంలో కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: నిరంతర ప్రయత్నంతోనే విజయం సాధించవచ్చని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక మిట్టూరులోని విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల 22వ వార్షికోత్సవ వేడుకలు ఆర్‌ఎల్‌ఎన్ కళ్యాణ మండపంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ సుమిత్ కుమార్, ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్, పూతలపట్టు ఎమ్మెల్యే కలిగిరి మురళి మోహన్, శ్రీ వివేకానంద ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అధినేత రవీంద్ర చౌదరి విచ్చేశారు. ఇందులో భాగంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్నెట్ యుగంలో సమాచారం అందరికీ అందు బాటులో వుంటోందని, విద్యార్థులు టెక్నాలజీని సద్వి నియోగం చేసు కోవాలని తెలిపారు. నేటి ఆధునిక యుగంలో ప్రతి విద్యార్థి విద్యతో పాటు నైపుణ్యాలను కూడా అలవరుచోవాలని, ఆంగ్లభాషపై పట్టు సాధించాలని, సృజనాత్మకతను పెంచుకోవాలాలన్నారు. నేడు గ్రామీణ ప్రాంత విద్యార్థులు అద్భుత ఉద్యోగ అవకాశాలున్నాయని, క్రమశిక్షణతో దృఢ చిత్తంతో లక్ష్యం వైపు పయనించినప్పుడు

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

విజయం సాధించవచ్చన్నారు. అందుబాటులో వున్న టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటూ చెడుకు గురి కాకుండా భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ మాట్లాడుతూ విద్య కేవలం ఉపాధి కోసం మాత్రమే కాకుండా, జీవితంపై బాధ్యత, సమాజంపై గౌరవభావం కలిగి వుండాలన్నారు. ప్రతి అవమానాన్ని అవకాశంగా మలచుకోని అభివృద్ధి వైపు దూసుకెళ్లాలని సూచించారు. తెలుగు భాషపై తన మక్కువలను వివిధ పాటల రూపంలో విశేషంగా చెప్పారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు తన పాటల రూపంలోనే సమాధానాలిస్తూ సభాప్రాంగణాన్ని ఉత్తేజపరిచారు. తన జీవితం ప్రారంభం నుండి ఆస్కార్ గెలవడం దాకా జరిగిన జ్ఞానాన్ని తెలుగు పాటల ద్వారా చమత్కారంగా వివరించారు. విజయం విద్యాసంస్థల అధినేత డాక్టరు ఎం తేజోమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఎదగాలంతే సానుకూల దృక్పథం, అంకిత భావం, క్రమశిక్షణ, సమస్యలను అధిగమించే శక్తి, ప్రజ్ఞ అలవరుచుకోవాలన్నారు. రైతు కుటుంబంలో పుట్టి తమ విజ్ఞానాలతో, చదువులతో ఎంతోమంది ఉన్నత స్థానా లలో ఉన్నారని, అందుకు తమ విద్యార్థులే ఉదాహరణలని కొంత మంది పూర్వ విద్యార్థులను ఉదహరించారు. విజయం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టరు శైలజామూర్తి వార్షిక నివేదికను సమర్పిస్తూ 2000వ సంవత్సరంలో చిన్న కోచింగ్ సెంటర్‌గా ప్రారంభించి నేడు కెజి నుండి పిజి వరకు ఎనిమిది వేలకు పైగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఉత్తమ శిఖరాలు అందు కొంటు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఎంతో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తను పరామర్శిస్తున్న విజయానందరెడ్డి

వైసిపి కార్యకర్తలకు అండ: విజయానందరెడ్డి

ప్రజాశక్తి -గుడిపాల: వైసిపి కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటానని చిత్తూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త విజయానంద రెడ్డి అన్నారు. మండలంలోని 197 రామాపురానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక సర్పంచ్ జనార్ధన్‌కు ఇటీవల ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో ఆయనను శనివారం పరా మర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయానంద రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడవద్దని వారికి పార్టీ అండదండలు ఉంటా యన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపాల మండల, చిత్తూరు నగర అధ్యక్షులు ప్రకాష్, శ్రీధర్ పాల్గొన్నారు.

కల్పవృక్ష వాహనంపై సీతారాములు

ప్రజాశక్తి -కార్వేటినగరం: శ్రీరామనవమి వార్షికోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో వెలసిన శ్రీసీతా రామ, లక్ష్మణులు కల్పవృక్షవాహనంపై పురవీధుల్లో విహరించారు. ఉదయం సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం వంటి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులకు పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనే, నారికేళి జలాలు వంటి సుగంధ ద్రవ్యాలతో వేద పండితులు వేద మంత్రాల మధ్య స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం స్వామికి పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు. విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం స్వామి తిరుచి వాహనంపై ప్రతిష్టించి ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి పురవీధుల్లో ఊరేగారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్‌కుమార్, వేద పారాయణులు, వేదపండితులు రమేష్, శభరి, గోపాలా చారి, షరాబ్ బాబుసురేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా హనుమ, గరుడ వాహనాల ప్రతిష్ట

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మండలంలోని బుక్కాపట్నం పంచాయతీ రెడ్డెపల్లి గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమ గరుడ వాహనాల ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు తెలిపారు. గణపతి ప్రార్ధన, మండపారాధన అంకుర రోహణం, గణపతి హోమం, నవగ్రహ హోమం, వాస్తు హోమం, మండప దేవత హోమం అభిషేకం తీర్థ ప్రసాదాల వినియోగం, కోలాటాల చెక్కభజననలతో పూజను శనివారం ప్రారంభించారు. ఆదివారం ఉదయం శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ గరుడ దేవేరుల ప్రాణ ప్రతిష్ట, పూర్ణాహుతి, సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిం చనున్నారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

పెచ్చులూడుతున్న పైకప్పులు

శిథిలావస్థలో మండల పరిషత్ దుకాణాల సముదాయం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణ స్థానిక నడిబొడ్డులోని మెయిన్ స్కూల్ కాంప్లెక్స్‌లో, మండల పరిషత్ ఆధ్వర్యంలో ఉన్న వ్యాపార సముదాయల దుకాణాల పై కప్పు పెచ్చులూడి శిధిలావస్థకు చేరుతున్నా అధికారులు దృష్టి సారించడం లేదు. సమస్యను విన్నవించుకున్నా ఫలితం లేదు. వ్యాపారాలను కొనసాగించా లంటే ఏ క్షణాన ఏం జరుగుతుందోనని వ్యాపారస్తులు ఆదోళన చెందుతున్నారు. వర్షం వచ్చిందంటే కప్పు ఉరిసి సామగ్రి అంతా చెడిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో దుకాణాలు రోడ్డు మట్టానికన్నా లోతట్టులో ఉన్నందున రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు దుకాణాలలో చేరడంతో వారికీ తీవ్ర నష్టం వాటిల్లింది. షాపుల పైకప్పు పెచ్చులూడి పడడంతో కొంతమందికి గాయాలయ్యాయి. గతంలో ఎంపీడీవో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని వ్యాపారస్తులు తెలిపారు. ఈ విషయంపై తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, దుకాణదారులకు న్యాయం చేయాలని వ్యాపారస్తులు కోరుతున్నారు. ఎంపీడీవో రమేష్ బాబును వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదని, వెంటనే సంబంధిత ఏఈని పంపి చర్య తీసుకుంటామని తెలిపారు.

సమాజంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పలమనేరు: సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. పెద్దపంజాణి మండలం కొల త్తూరు ప్రాథమి కోన్నత పాఠశాల ఉపాధ్యా యులు వీకేనగేష్ ఉద్యోగ విరమణ సభను పలమనేరు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వాల ఏర్పాటు లో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైందన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటులోనూ ఉపాధ్యాయులు చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం అన్ని రకాల తోడ్పాటు అందిస్తుందన్నారు. ఉపాధ్యాయులు తమ సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వానికి తెలిపి పరిష్క రిస్తా మని తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన నగేష్ ను సన్మా నించి ఆయన సేవల ను కొనియాడారు. ఈ సంద

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

ర్భంగా ప్రభుత్వ నూతన విద్యా విధానం తోఎదురవుతున్న సమస్య లపై పలువురు ఉపాధ్యాయులు ఆయనకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు గురురాజా రావు, తులసినాథం నాయుడు, సోమచంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రసన్న కుమార్‌లతో పాటు టిడిపి నాయకులు సోమశేఖర్ గౌడ్, కుట్టి, గిరిబాబు ఖాజా, మదన్, శ్రీధర్ పాల్గొన్నారు.

ఎస్ఐ మానవత్వం..!

గాయపడ్డ వృద్ధురాలిని వాహనంలో ఆస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఓ వృద్ధురాలిని ఎస్ఐ గుర్తించి తన వాహనంలో ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. ద్విచక్ర వాహనంలో వెళుతున్న ఓ వృద్ధురాలు ఐబీపీతో అయ్యన్న గారి పల్లి రోడ్డు దగ్గర ద్విచక్ర వాహనం నుండి నెమ్మదిగా కళ్ళు తిరిగి కిందకు పడి పోవడంతో వెనుక వస్తూ గమనించిన ఆర్ఎంపీ డాక్టర్ మధులి స్పందించి ఆ వృద్ధురాలికి వెంటనే ప్రాథమిక చికిత్స సిపిఆర్ చేయడంతో కాస్త ప్రాణాపాయం నుండి బయటపడింది. ఆ సమయానికి వెదురుకుప్పం ఎస్ ఐ వెంకటసుబ్బయ్య పోలీస్ స్టేషన్ కు విధులు నిర్వహిం చేటందుకు శనివారం వెళుతూ అక్కడ ఆపి జరిగిన

గాయపడిన వ్యక్తిని తన వాహనంలో ఎక్కించుకుంటున్న ఎస్ఐ

సంఘటనను చూసి వృద్ధురాలిని ఆయన వాహనంలో పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. ఎలాగైనా వృద్ధు రాలని కాపాడా లనే ఆలోచన ఎస్ఐ వెంకట సుబ్బయ్య స్పందిం చి మానవ త్వం చాటు కున్నారు. వృద్ధురా లు గాజంకి గ్రామానికి చెందిన ఆమెగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

పారిశుధ్యంపై అవగాహన

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: పారిశుధ్యంపై పాట రూపంలో అవగాహన ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి కవిత ప్రియదర్శిని పేర్కొన్నారు. మండలంలోని గుండ్ల కట్టమంచి పంచాయతీలో పారిశుధ్యంపై కళాజాత ప్రదర్శన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహాల మధ్యలో వ్యర్థాలు వేయకూడదని, వాటి వల్ల దుర్వాసన వెదజల్లి ప్రజలు అనారోగ్యానికి గురవుతురన్నారు. మురికి కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలని మురికి కాలువలో ప్లాస్టిక్ కవర్లు, ఖాళీ బాటిళ్లు, వ్యర్థాలు వేయడం వల్ల మురికి కాలువలు నిండిపోయి మురుగునీరు ప్రవహించకుండా ఆగిపోవడంతో దోమలు వృద్ధి చెంది విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం వుందని పరిసరాలను పరిశు భ్రంగా ఉంచు కోవాలని సూచించారు. అనంతరం పారిశు ధ్యంపై పాటల ప్రదర్శన ద్వారా అవగాహన చేపట్టారు ఈ

పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తున్న కళాజాతా బృందం

కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహేంద్ర, కళాజాత బృందం రమణ బాబు, వీరయ్య, గ్రామస్తులు నాగరాజు, గోపాల్, శివయ్య పాల్గొన్నారు.

విజయరామరాజు సేవలు మరువలేనివి..

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: ఎస్‌టియు ఉద్యమ పితా మహుడు, మాజీ ఎమ్మెల్సీ వీణా విజయరామరాజు సేవలు అమూల్యమని ఆ సంఘం నాయకులు కొనియా డారు. విజయరామరాజు 25 వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ ఉన్నత విలువలతో , అభ్యుదయ భావాలతో ఎన్నో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి వీణా విజయరామరాజు అని తెలిపారు. ఎస్‌టియు చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు సీనియర్ నాయకులు

వీణా విజయరామరాజుకు నివాళులు అర్పిస్తున్న ఎస్‌టియు నాయకులు

పురుషోత్తం, దేవరాజు రెడ్డి, చిత్తూరు డివిజన్ కన్వీనర్ బిక్కా మురళి, కో కన్వీనర్ ఢిల్లీ ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రన్, సంఘనాయకులు సుబ్రహ్మణ్యం పిళ్లై, రంగనాథం, గణపతి, చంద్ర, ప్రభు, మధుబాబు పాల్గొన్నారు.

ఘనంగా రాజగోపాల్ నాయుడు జయంతి

ప్రజాశక్తి - తవణంపల్లి: స్వాతంత్ర్య సరమయోధులు, మాజీ ఎంపీ పాటూరు రాజగోపాల్ నాయుడు 105వ జయంతిని ఆయన స్వగ్రామం తవణంపల్లి మండల, దిగువమాగంలో రాజన్న మెమోరియల్ పార్క్‌లో శనివారం నిర్వహించారు. మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి, అమర రాజా వ్యవస్థాపక అధ్యక్షుడు గల్లా రామచంద్ర నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్నతో కలిసి రాజగోపాల్ నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గల్లా అరుకుమారిమనమడు యువ హీరో గల్లా అశోక్ జన్మదినం సందర్భంగా గల్లా అశోక్ అభిమానులు , సమీప గ్రామాల ప్రజలు భారీ కేక్ కట్ చేసి గల్లా అశోక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ పాటూరు రాజగోపాల్ నాయుడు జీవితం ఎంతోమంది యువతీ యువకు లకు ఆదర్శమన్నారు. బుద్ధ వెంకన్న మాట్లాడుతూ రాజగోపాల్ నాయుడు రాష్ట్రానికి అపారమైన సేవలు అందించా రన్నారు. గల్లా అరుణ కుమారి మాట్లాడు తూ తన తండ్రి రాజ గోపాల్ నాయుడు, అశోక్‌ల జన్మదినం ఒకే రోజు రావటం చాలా



రాజగోపాల్‌నాయుడు విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సంతోషంగా వుంద న్నారు. గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ రాజ గోపాల్ నాయుడు ఎంతో మందికి మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. అశోక్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు నిర్వహించిన కోలాటాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమం లో తవణంపల్లి జెడ్పిటిసి వెంకటేష్, కొండరాజు కాల్వ మాజీ సర్పంచ్ మహేష్, దిగువమాగం సర్పంచ్ గోపి, రాజన్న ఫౌండేషన్ హెడ్ సతీష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గల్లా అశోక్ అభిమానులు సురేష్ ఎల్లంపల్లి, గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి -బంగారుపాలెం: ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడని సిఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ బంగారు పాలెం మండలం తంబుగాని పల్లి పంచా యతీ వెంకటాపురానికి చెందిన శ్రీరాములు కుమారుడు శివయ్య (43) మార్చి 21వ తేదీ తంబుగానుపల్లి నుండి తుంబ పాల్యానికి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా అదుపు తప్పి బోల్తా పడ్డాడు. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలు కాగా బంగారుపాలెం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. శివయ్య పరిస్థితి విషమించి శనివారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతుడు శివయ్యకు టిడిపి మండల అధ్యక్షులు జయప్రకాశ్ నాయుడు ధరణి సంతాపం ప్రకటించారు.

మృతి చెందిన శివయ్య (ఫైల్‌ఫొటో)

జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పిస్తున్న పోలీసులు

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

ప్రజాశక్తి -రొంపిచర్ల : రొంపిచర్ల మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ ఆవరణ లో మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను రొంపిచర్ల ఎస్ఐ బి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై బి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అణగారిన బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన గొప్ప పోరాటయోధుడని, సామాజిక న్యాయం, సమసమాజ నిర్మాణం కోసం, పేదల అభ్యున్నతి కోసం పోరాడిన యోధుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు, హెడ్ కానిస్టేబుల్ రెడ్డప్ప రెడ్డి పాల్గొన్నారు.

రొంపిచర్ల: రొంపిచర్ల తహశీల్దారు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని తహశీల్దారు కిరణ్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తహశీల్దారు పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ దళితుల హక్కుల ఆశయ సాధన కోసం, పేదల అభివృద్ధి కోసం, షెడ్యూల్డ్ కులాల వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు లోకేష్, సీనియర్ అసిస్టెంట్ ముబారక్, వీఆర్ఏలు లక్ష్మణ, ఇర్ఫాన్ అలీ పాల్గొన్నారు.

కుప్పం టౌన్ : కుప్పం పట్టణ పరిధిలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుక లను ప్రభుత్వ కార్యా లయాలలో ఘనం గా నిర్వ హించారు. కడా కార్యాల

యంలో పీడీ వికాస్ మరమ్మత్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పురపాలక సంఘం కార్యాలయంలో ఫ్లోర్ లీడర్ జీమ్ దాము ఆధ్వర్యంలో కమిషనర్ శ్రీనివాసరావు, కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో బిసిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు బిసి నాగరాజు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికీ, అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -కార్వేటినగరం: కార్వేటినగరం పోలీస్ స్టేషన్ లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధు లు నిర్వహిస్తున్న కుబేంద్రన్ అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 1వ తేదీ మృతి చెందాడు. నగరి డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ అతని కుటుంబాన్ని శనివారం పరామర్శించి ప్రభుత్వం తరపున మట్టి ఖర్చులకు అందించిన 20 వేల రూపాయల చెక్కును మృతుని కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కుబేంద్రన్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటా మన్నారు. ప్రభుత్వం తరపున అందాల్సిన మొత్తాన్ని అందించి ఆర్థికంగా ఆదుకుంటామని పేర్కొన్నారు. కుబేంద్రన్ విధి నిర్వహణలో ఎంతో అంకిత భావంతో పని చేశారని అలాంటి సిబ్బంది మృతి చెందడం బాధా కరమన్నారు. డీఎస్పీ వెంట సీఐ హనుమంతప్ప, ఎస్ఐ రాజ్ కుమార్, పలు వురు సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF SENIOR CIVIL JUDGE, PALAMANER, CAMP COURT KUPPAM.
I.A. No. 44 /2025
H.M.O.P.No. 60/2024
Between: Sri Gopi, son of Sri.P. Subramanyam, residing at Manendram village Muddanapalli post. Ramakuppam Mandal, Chittoor district, A.P. **...Petitioner-Husband.**
And: Smt. R. Praveena, daughter of T. Redeppa, Residing at Tavadakuppam village, Pedda charlarlakunta post, Bairedlapalli Mandal, Chittoor district, A.P.
...Respondent-Wife
NOTICE TO RESPONDENT
TO,
Smt. R. Praveena, D/O T. Redeppa, W/O Gopi, Residing at Tavadakuppam village, Pedda charlarlakunta post, Bairedlapalli Mandal, Chittoor district, A.P
Madam,
Take notice that the Petitioner has filed a petition seeking dissolution of marriage between you and the petitioner under section 13 of HINDU MARRIAGE ACT in the above said case. You are hereby informed through this paper publication to appear in person or through your advocate on 15-04-2025 at 10-30 a.m. before the above said Hon'ble Court and file your objections if any. In default of your appearance on 15-04-2025 at 10-30 a.m., the matter will be heard and decided ex parte.
DATE OF HEARING: 15.04.2025.
-By order of court-
Sri.V.S. SREEKANTH, B.A., L.LB.,
Smt. V.S. SHYLASHREE, B.SC., L.LB.,
ADVOCATES, KUPPAM - 517425